





www.siridaily.com

తెలుగు డిజిటల్ న్యూస్

# సిరి

...People Voice

శుక్రవారం, జనవరి 3, 2025 | సంపుటి-1 సంచిక-23 పేజీలు - 6

The Largest Readers Local Digital Daily News Paper


# శిలాఫలకానికి పదమూడేళ్లు!

- అసంపూర్తిగా మహిళా స్వశక్తి భవనం..
- నిర్మాణం పనులు పూర్తి చేయని అధికారులు..
- గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురి..
- పూర్తి చేయించాలని జగ్గారెడ్డికి విజ్ఞప్తి..

5



పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఐకెపి-అర్బన్ ( మెప్మా ) పురపాలక సంఘం సంగారెడ్డి మహిళా స్వశక్తి భవనం శంకుస్థాపన చేసి సరిగ్గా **13** సంవత్సరాలు గడుస్తున్నాయి. అప్పటి ప్రభుత్వ విప్ (శాసనసభ సభ్యులు ) తూర్పు జయప్రకాశ్ రెడ్డి ,**2012**లో అప్పటి ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇప్పుడు ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో శిలాఫలకాలికే అంకితం అయిపోయిన భవనాలను గత ప్రభుత్వం కూడా పట్టించుకోలేకపోయింది. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి మహిళా స్వశక్తి భవనాన్ని పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని మహిళా సంఘాలు కోరుకుంటున్నాయి.

-సంగారెడ్డి, సిరిన్యూస్



# పథకాలు పటిష్టంగా అమలు చేయాలి

- నిరుపేదలకు అందేలా చూడాలి
- రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తేవాలి
- నూతన సంవత్సరంలో అధికారులు పెట్టింపు ఉత్సాహంతో పని చేయాలి
- సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి

5

ఉద్యోగులు రెట్టింపు

# ఉత్సాహంతో పనిచేయాలి

- జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి
- టీఎన్‌జీవోలకు జిల్లా ఎస్పీ, అదనపు కలెక్టర్, అదనపు ఎస్పీ సూచన

2






# మిత్తి మీరిన ఆగడం?

## ప్రాణాలు తీస్తున్న ప్రైవేట్ ఫైనాన్సులు?

- అమాయకుల అవసరాలే ఆసరాగా అడ్డగోలు దోపిడీ
- తీసుకున్న రుణంలో 20 శాతం చార్జీల పేరుతో కటింగ్
- ఆస్తులున్నా ప్రభుత్వ బ్యాంకుల్లో లభించని రుణం
- ఉమ్మడి జిల్లాలో ఆంధ్రా వడ్డీ వ్యాపారుల దోపిడీ




అమాయక అవసరాలను ఆసరాగా చేసుకుంటున్న ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల ఆగడాలకు ప్రజలు బలవుతున్నారు. తీసుకున్న రుణంలో సుమారు **20** శాతం వరకు పేపర్, బ్యాంకింగ్ తదితర కారణాలు చూపి చార్జీల కింద తొలగిస్తున్నారు. అయినప్పటికీ ప్రజలు ప్రైవేట్ ఫైనాన్సులను ఆశ్రయించక తప్పడం లేదు. ఇదే అదనుగా ఫైనాన్స్ సంస్థల నిర్వాహకులు బాధితుల బ్యాంక్ ఖాతాకు సంబంధించి మూడు నెలల లావాదేవీల చిట్టా అడుగుతారు. బ్యాంక్ సిబిల్ స్కోర్ చూస్తారు. సిబిల్ స్కోర్ తక్కువగా ఉందని, అందుకు గాను వారి వాహనాలను, ఇల్లు, ఖాళీ సలాలను తనఖా చేసుకుంటున్నారు. ఇలా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొంతమంది ముఠాగా ఏర్పడి ఉమ్మడి మెదక్ జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో డబ్బులు వడ్డీలకు ఇస్తున్నారు. ఒక్క రోజు వడ్డీ కట్టడం ఆలస్యమైనా మీ ఇంటి ముందు బైఠాయించి రచ్చరచ్చ చేస్తారు. ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకుని ప్రైవేట్ ఫైనాన్స్‌ల ఆగడాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

(ప్రత్యేక ప్రతినిధి – సిరిన్యూస్)

వివరాలు 2లో

# మిత్తి మీరిన ఆగడం?




## ప్రాణాలు తీస్తున్న ప్రైవేట్ ఫైనాన్సులు?

- అమాయకుల అవసరాలే ఆసరాగా అడ్డగోలు దోపిడీ
- తీసుకున్న రుణంలో 20 శాతం చార్జీల పేరుతో కటింగ్
- ఆస్తులున్నా ప్రభుత్వ బ్యాంకుల్లో లభించని రుణం
- ఉమ్మడి జిల్లాలో ఆంధ్రా వడ్డీ వ్యాపారుల దోపిడీ

*(ప్రత్యేక ప్రతినిధి – సిరిన్యూస్):*

అమాయక అవసరాలను ఆసరాగా చేసుకుంటున్న ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల ఆగడాలకు ప్రజలు బలవుత ున్నారు. తీసుకున్న రుణంలో సుమారు 20 శాతం వరకు పేపర్, బ్యాంకింగ్ తదితర కారణాలు చూపి చార్జీల కింద తొలగిస్తున్నారు. అయినప్పటికీ ప్రజలు ప్రైవేట్ ఫైనాన్సులను ఆశ్రయించక తప్పడం లేదు. ఇదే అదనుగా ఫైనాన్స్ సంస్థల నిర్వాహకులు బాధితుల బ్యాంక్ ఖాతాకు సంబంధించి మూడు నెలల లావాదేవీల చిట్టా అడుగుతారు. బ్యాంక్ సిబిల్ స్కోర్ చూస్తారు. సిబిల్ స్కోర్ తక్కువగా ఉందని, అందుకు గాను వారి వాహనాలను, ఇల్లు, ఖాళీ స్థలాలను తనఖా చేసుకుంటున్నారు. ఎలాంటి స్థిర లేదా చరాస్తులు లేనివారికి ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల ష్యూరిటీపై రుణాలు ఇస్తారు. ప్రభుత్వ ఉద్యోగులు ష్యూరిటీ ఇవ్వాలంటే వారికి రుణంగా తీసుకునే మొత్తంలో 5 శాతం ఇవ్వాలని, అయితేనే వారు అంగీకరిస్తారు. రుణం మొత్తానికి వడ్డీ, మొదటి నెల చెల్లించాల్సిన ఈఎంఐ ముందుగానే కట్ చేసుకుని డబ్బులు ఇస్తారు. ఇలా ప్రైవేట్ ఫైనాన్స్‌ల వద్ద రుణం తీసుకున్న వారికి సుమారు 25 శాతం వరకు డబ్బులు పోను మిగిలిన 75 శాతం మాత్రమే రుణగ్రస్తులకు చేరుతాయి. అవసరమున్నంత డబ్బు కావాలని వెళ్ళిన వారికి సుమారు 50 శాతం అంటే సగం వరకు మాత్రమే ఫైనాన్స్ లభించడం వల్ల సదరు వ్యక్తి మిగతా డబ్బులకు మరోచోట అప్పు చేయాల్సిందే. ఇలా ఒక వ్యక్తి ఒకే అవసరానికి పలుచోట్ల అప్పు చేయడం వల్ల తాను సంపాదించే దానికన్నా మించి ప్రతినెలా వడ్డీ, ఈఎంఐలు చెల్లించాల్సి వస్తుంది. కొన్ని నెలలు చెల్లించాక బాధితులకు ఈఎంఐలు భారంగా మారుతోంది. దాంతో ఫైనాన్స్‌లకు బకాయిపడతారు. ఈఎంఐ చెల్లించడంలో రెండు లేదా అంతకంటే ఎక్కువ రోజులు కాగానే ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు ఫోన్ చేయడం మొదలు పెడతారు. ఒకటి లేదా రెండు నెలలు బకాయి పడితే వాహనాలను సీజ్ చేస్తారు. ష్యూరిటీ ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగులకు ఫోన్ చేస్తారు. ఇక ఇంటికి వెళ్ళడం, రుణగ్రస్తులు ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్ళి భయభ్రాంతులకు గురి చేయడం, ఇతరుల ముందు కించపరిచే విధంగా మాట్లాడడం, ఇంటికి వచ్చి కుటుంబ సభ్యుల ముందు అసభ్య పదజాలంతో దూషించడం ఫైనాన్స్ సంస్థల నిర్వాహకులు చేసే పని.

### ప్రైవేట్ ఫైనాన్స్ దే హవా..

ప్రభుత్వ బ్యాంకుల్లో పేరొందిన వ్యాపారులకు, పైరవీకారులకు తప్ప మరెవరికి రుణం లభించని పరిస్థితి. అందుకే ప్రైవేట్ బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు విస్తరిస్తున్నాయి. చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునే వారికి ప్రభుత్వం ప్రోత్సహించేందుకు ముద్ర పథకం ద్వారా రుణం పొందే అవకాశం కల్పించినప్పటికీ బ్యాంకు నిబంధనలతో రుణం పొందలేక పోతున్నారు. దాంతో ప్రైవేట్ ఫైనాన్స్‌లను ఆశ్రయిస్తున్నారు. సిద్దిపేట జిల్లాలోని ప్రధాన పట్టణాలైన సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్, హుస్నాబాద్, చేర్యాల, మెదక్ జిల్లాలోని మెదక్, నర్సాపూర్, తూప్రాన్, రామాయంపేట, సంగారెడ్డి జిల్లాలోని సంగారెడ్డి, పటాన్‌చెరు, జోగిపేట, జహీరాబాద్, సదాశివపేట ప్రాంతాల్లో ఫైనాన్స్ సంస్థలు కార్యాలయాలు ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు కొనసాగిస్తున్నాయి. కొన్ని సంస్థలు ఏజెంట్లను నియమించుకుని వారి ద్వారానే వ్యాపారం కొనసాగిస్తున్నాయి. సిద్దిపేట రూరల్ మండలంలోని పెద్దలింగారెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల ప్రైవేట్ ఫైనాన్స్ ప్రతినిధులు ఫోన్ ద్వారా వేధించడమే కాకుండా ఇంటి ముందు బైఠాయించారు. దుర్భాషలాడుతూ, అమర్యాదగా ప్రవర్తించారు. మనస్థాపం చెందిన వ్యక్తి గ్రామం శివారులోని మామిడి తోటలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ విషయంపై కుటుంబ సభ్యులు ఫైనాన్స్ నిర్వాహకుపై ఫిర్యాదు చేసినా పట్టించుకోక పోగా మృతునిపై కేసు నమోదు చేశారు. ఇలా వెలుగులోకి రాకుండా ఉన్న సంఘటనలు అనేకంగా ఉంటాయని తెలుస్తోంది.

### పోలీసుల దాడులు

**సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఇటీవల పోలీసులు వడ్డీ వ్యాపారులపై ఆకస్మిక దాడులు చేశారు. వారి ఇంట్లో, ఆఫీసులో ఉన్న నగదును, బంగారు వస్తువులను సీజ్ చేశారు. దాంతో గ్రామాలలో, చిన్నచిన్న పట్టణాల్లో వడ్డీకి రుణం లభించే అవకాశం లేకుండా పోయింది. పంటల సాగు కోసం రైతులు అవసరమైన డబ్బులు కావాలంటే రుణం దొరకడం సమస్యగా మారింది. అందుకే ప్రైవేట్ ఫైనాన్సులు గ్రామాల వరకు చేరుకున్నాయి.**

### ఆంధ్రా వ్యాపారుల దోపిడీ

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొంతమంది ముఠాగా ఏర్పడి ఉమ్మడి మెదక్ జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో డబ్బులు వడ్డీలకు ఇస్తున్నారు. వారు డబ్బులు అప్పుగా ఇవ్వాలి అంటే ముందుగా కొంత మొత్తం చెల్లించాల్సి ఉంటుంది. ఉదాహరణకు రూ.50వేల రుణం కావాలంటే ముందుగా రూ.15వేలు ఇవ్వాలి. వారం రోజులు గడిచాక రూ.50వేలు అప్పుగా ఇస్తారు. ప్రతి వారంలో ఒకరోజు ఇంటికి వసూలుకు వస్తారు. నిమిషం లేటయినా ఇంటి ముందు బైఠాయించి రచ్చరచ్చ చేస్తారు. ఇది ఆంధ్ర వ్యాపారుల ముఠా పనితీరు. వీరి ప్రవర్తన పట్ల బాధితులు ఎవరైనా పోలీసులకు ఫిర్యాదు చేస్తే ముఠాకు చెందిన పెద్ద మనుషులు రంగంలోకి దిగి పోలీసులతో బేరం కుదుర్చుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. సిద్దిపేట జిల్లాలోనే కాకుండా ఉమ్మడి జిల్లాలో అనేక సంఘటనలు జరిగినా కేసులు నమోదు కాకపోవడం గమనార్హం. ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకుని ప్రైవేట్ ఫైనాన్స్‌ల ఆగడాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

---

# ఉద్యోగులు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలి

**మెదక్, జనవరి 2 సిరి న్యూస్** ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్, ఎస్పీ, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో జిల్లా ఎస్పీ ఉదయ భాస్కర్ రెడ్డి అదనపు కలెక్టర్ మెంచు నగేష్ , అదనపు ఎస్పీ మహేందర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య లను టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ నూతన సంవత్సరంలో ఉద్యోగులు రెట్టింపు ఉత్సాహంతో బాధ్యతలు నిర్వర్తిస్తూ శాంతి భద్రతల నిర్వహణలో, ప్రజా సంక్షేమ పథకాలు అమలుపరచడం లోప్రభుత్వ యంత్రాంగానికి తోడ్పాటు అందించి మెదక్ జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ అదనపు కలెక్టర్లు సూచించారు. టీఎన్జీవో జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఎండి ఫజలుద్దీన్, కోటి రఘునాథరావు, లీల, సంయుక్త కార్యదర్శులు పోతురాజు శంకర్, రాధా, ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, మెదక్ నర్సాపూర్ యూనిట్ల అధ్యక్షులు ఆరేళ్ల రామా గౌడ్, కే శేషాచారి, టీఎన్జీవోలు శేఖర్, ప్రణయ్, మహేందర్, సత్యనారాయణ, సంగమేశ్వర్ లు ఉన్నారు.

### జిల్లా అధ్యక్షులను కలిసిన ఉద్యోగులు..

ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా టీఎన్జీవో అధ్యక్ష కార్యదర్శులు దొంత నరేందర్, మినికి రాజ్ కుమారులను మర్యాదపూర్వకము గా కలిసి పూల మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన సహకార శాఖ, వసతి గృహ సంక్షేమ శాఖ ల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, ఆరేళ్ల రామా గౌడ్, కే శేషాచారి, సంగమేశ్వర్, శేఖర్, వారి వెంట ప్రణయ్, మహేందర్, పురుషోత్తం, తదితర ఉద్యోగులు ఉన్నారు.

---

# కస్టోడియన్ భూములను చదును చేస్తున్న పేదల అరెస్టు

### మద్దతుగా నిలిచిన సీపీఐ నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**శివంపేట, జనవరి 2(సిరి న్యూస్)** మెదక్ జిల్లా గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మాపూర్ లో కస్టోడియన్ భూములను పేదలకు పంచాలని గత కొన్ని రోజుల నుంచి చదును చేస్తున్న పేదలను, వారికి మద్దతు ప్రకటించిన సీపీఐ నాయకులను పోలీసులు గురువారం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. లక్ష్మాపూర్ గ్రామ పరిధిలోని కస్టోడియన్ భూములను పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ పేదలు చదును చేస్తున్నారు. ఈ భూములను అక్రమార్కులు ఇష్టారీతిగా కబ్జాలు చేస్తూ అమ్ముకుంటున్నారని వారు ఆరోపించారు. ఈ విషయంలో సిరి దినపత్రిక పతాక శీర్షికన కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. అయితే పేదలు మాత్రం



తమకు భూములను కేటాయించాలని కోరుతూ చదును చేయడంతో వారిని పోలీసులు అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## పంచాయితీ ఎన్నికల్లో 16 గ్రామ పంచాయితీలు

# కైవసం చేసుకుంటాం

▪ జిల్లా బీజేపీ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు చింతల యాదగిరితో



- కాంగ్రెస్ హిందువులకు అన్యాయం చేస్తుంది
- బీఆర్ఎస్ హయాంలో కుటుంబపాలన
- యువత బీజేపీ వైపే మొగ్గు
- రేవంత్ సర్కార్ రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయలేదు
- ఇందిరమ్మ కమిటీలు వేసి ఇష్టం వచ్చినట్టు లబ్ధిదారుల ఎంపిక

సిరి ప్రత్యేక ఇంటర్వ్యూ

**కొల్చారం, జనవరి 2 (సిరి న్యూస్):**

**సిరి: స్థానిక ఎన్నికల్లో ఎన్ని పంచాయతీలు గెలుపొందుతారు ?**

**యాదగిరి:** మండల వ్యాప్తంగా 21 గ్రామ పంచాయతీ ఉన్నాయి.. ప్రతి గ్రామంలో బూత్ స్థాయి సభ్యులతో పాటు శక్తి కేంద్రం ఇన్చార్జిలు ఉన్నారు. కచ్చితంగా 16 పంచాయతీలను కైవసం చేసుకుంటాం.

**సిరి: ఏ ఏ పార్టీల మధ్య పోటీ ఉంటుంది ?**

**యాదగిరి:** బీజేపీ, కాంగ్రెస్ మధ్యనే పోటీ ఉంటుంది. ఎందుకంటే నరేంద్ర మోడీ భారత ప్రధాని ఆయనకంటూ ప్రత్యేక స్థానం ఉన్న మాట అందరికీ తెలుసు, మేము గట్టిగా పని చేస్తున్నాం. కచ్చితంగా ఎక్కువ స్థానాలు సాధించి తీరుతాం, కాంగ్రెస్ పార్టీ కేవలం మైనార్టీలకు మద్దతుగా ఉండి హిందువులకు అన్యాయం చేస్తుంది. ఈ విషయం జగమెరిగిన సత్యం ఎక్కువ మంది యువత భారతీయ జనతా పార్టీలోనే కొనసాగుతున్నారు.

**సిరి: బీఆర్ఎస్ పదేళ్ళపాటు అభివృద్ధి కార్యక్రమాలు చేసింది కదా ?**

**యాదగిరి:** బీఆర్ఎస్ కేవలం కుటంబ పాలన కొనసాగించింది. ప్రజల్లో ఆ పార్టీపై అసంతృప్తిగా ఉన్నారు. రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికల నిర్వహిస్తే కచ్చితంగా బీజేపీ అధికారంలోకి వస్తుంది.

**సిరి: కాంగ్రెస్ ఆరు గ్యారంటీల మాటేమిటి ?**

**యాదగిరి:** రేవంత్ సర్కార్ రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయలేదు. ఇప్పటివరకు రైతులకు పెట్టుబడి సాయం అందించడం లేదు. పెంచుతామన్న పెన్షన్లు ఇప్పటికీ అమలు కాలేదు. ఇందిరమ్మ కమిటీలు వేసి వారి ఇష్టం వచ్చినట్టు లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అన్యాయం జరుగుతున్న విషయం వాస్తవం.

## సీనియర్ సిటిజన్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- కార్పోరేటర్ సింధు ఆదర్శరెడ్డి
- నూతన డైరీ, కేలండర్ ఆవిష్కరణ




**రామచంద్రపురం, జనవరి 2 (సిరిన్యూస్):** భారతి నగర్ డివిజన్ ఏంఐ జి కాలనీలో గల సీనియర్ సిటిజన్స్ భవన్ లో గురువారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసిషన్ ఏర్పాటు చేసిన 2025 వ సంవత్సరం డైరీని కార్పోరేటర్ సింధు ఆదర్శరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆర్థికంగా వెనుకబడిన సుమారు 241 భేల్ రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. సీనియర్ సిటిజన్స్ కు ఏటువంటి సమస్య ఉన్నా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం భేల్ యూనియన్ నాయకులు రాజు నాయక్,సీనియర్ సిటిజన్స్ సభ్యులు వైకుంఠ రావు,రామ రావు,వెంకట్ రెడ్డి, దేవేంద్ర చారీ,రాధ కృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి వైద్యం అందాలి

- ఆరోగ్యశ్రీ పరిమితి రూ. 10లక్షలకు పెంపు
- సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే పటోళ్ల సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, జనవరి 2 (సిరిన్యూస్):** నారాయణఖేడ్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో సీఎంఆర్ఎఫ్ చెక్కులను నారాయణఖేడ్ ఎమ్మెల్యే పటోళ్ల సంజీవరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం మనూర్ మండల చెక్కులు 17, నారాయణఖేడ్ మండల చెక్కులు, 54 నిజాం పేట్ మండల చెక్కులు 20 ,కల్హేర్ మండల 10 చెక్కులను లను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పేదవాడికి మంచి వైద్యం అందాలని దృష్టిలో ఉంచుకొని ఐదు లక్షల ఆరోగ్యశ్రీ ఉన్న పథకాన్ని 10 లక్షలకు పేదవానికి సహాయపడే విధంగా ఈ ఆరోగ్య శ్రీ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. గతంలో ఈ బిఆర్ఎస్ నాయకులు హాస్పిటల్లో చేరకున్న సరే దొంగ ఆసుపత్రి పత్రాలను సృష్టించి లక్షల రూపాయలను దోచుకున్నారు. అలా జరగకుండా మా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ప్రతి ఆసుపత్రిలో ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు,ఈ కార్యక్రమంలో వివిధ మండ లాల ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 4న సిపిఐ (ఎం) తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభ

- కవులు, రచయితలు, కళాకారులతో జనకవనం నిర్వహణ
- ముఖ్య అతిథిగా ప్రజా కవి గోరేటి వెంకన్న

**సంగారెడ్డి , జనవరి 2 (సిరిన్యూస్):** సంగారెడ్డి రెడ్డిలోని కిషన్ భవన్ నందు ఈనెల 4న సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాలుగు మహాసభల సందర్భంగా కవులు కళాకారులు, రచయితలతో ( జనకవనం ) నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈకార్య క్రమానికి సభాధ్యక్షులుగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య, కే, రాజయ్య వ్యవహరించనుండగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ప్రజా కవి గోరేటి వెంకన్న, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. వీరయ్య, తెలంగాణ సాహితి అధ్యక్షులు వల్లబాపురం జనార్ధన్, తెలంగాణ సాహితి ప్రధాన కార్యదర్శి ఆనందచారి, ప్రజా నాట్యమండలి ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహ, ఎకె సలీమా, సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజు, ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి ఎ.నాగభూషణం పాల్గొననున్నారు.

## రూ.40 కోట్లతో అమృత్ పథకం పనులకు శ్రీకారం

- నేడు ప్రారంభోత్సవం చేయనున్న మంత్రి దామోదర రాజనర్సింహ

**సంగారెడ్డి , జనవరి 2 (సిరిన్యూస్):** అమృత్ పథకంలో భాగంగా శుక్రవారం మంజీర ఆస్పత్రి దగ్గర రూ.40 కోట్ల తో చేపట్టిన వాటర్ ట్యాంకులు, కొత్త పైపు లు, కొత్త సంపుల నిర్మాణం, బైపాస్ లో ఎంఎం గార్డెన్స్ ముందు కొత్తగా కట్టిన దుకాణ సముదాయాలు, ఎంపీడీఓ ఆఫీస్ లో మోడల్ ఇందిరమ్మ ఇల్లు పనుల ప్రారం భోత్సవానికి జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, టిజిఐఐసి చైర్మన్, నిర్మలా జగ్గా రెడ్డి హాజరవుతారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. పార్టీ నాయకులు, కార్య కర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

### కేసీఆర్ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి



**మెదక్, జనవరి 2 (సిరిన్యూస్):** ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ను ఎమ్మెల్సీ శేరి సుభా ష్రెడ్డి గురువారం కలిసి శుభాకాంక్షలు తెలి పారు. కేసీఆర్ నుండి ఆశీస్సులు పొందినట్లు సుభాష్రెడ్డి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు గోపాల్ రావు, మహిపాల్ రెడ్డి, యమి రెడ్డి, శ్రీను నాయక్ ఉన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# రాజకీయంగా పద్మశాలీలు ఎదగాలి

- స్థానిక సంస్థల్లో సత్తా చాటాలి
- రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్‌కుమార్
- నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**శివంపేట, జనవరి 2 (సిరిన్యూస్ )** శివంపేట మండల కేంద్రంలోని దంతాన్ పల్లి గ్రామంలో మండల పద్మశాలీలు ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ హాజరై నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాజకీయంగా పద్మశాలీలు వెనుకబడి ఉన్నామని గుర్తుచేశారు. వచ్చే సాధారణ ఎన్నికలలో పద్మశాలీల సత్తా చూపాలని సర్పంచులుగా ఎంపిటిసిలుగా జెడ్పిటిసిలుగా రాజకీయంలో ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటిరాజకుమార్, మెదక్ జిల్లా అధ్యక్షులు మేకల జయరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి మారుతి, శివంపేట మండల అధ్యక్షులు బొడ్డు బిక్షపతి, వెల్దుర్తి మండల అధ్యక్షులు గజం వెంకటేశం, జిల్లాలోని పద్మశాలీలు క్యాలెండర్ ఆవి ష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అరవింద్ కుమార్ కుటుంబానికి ఆర్థిక సహాయం

### రూ. 15వేలు కుటుంబ సభ్యులకు అందజేసిన రెవెన్యూ సంఘం



**సంగారెడ్డి, జనవరి 2 (సిరి న్యూస్)** సంగారెడ్డి జిల్లాకు సంబంధించిన జూనియర్ సహాయకులు ఎం.అరవింద్ కుమార్ ఆకస్మిక మృతి చెందగా అతని కుటుంబానికి చేయూతనిచ్చేందుకు టీజీటీఏ, టిజిఆర్ఎస్ఎం సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో 15 వేల రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మర్రి ప్రదీప్ , జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర ప్రకాష్ పాల్గొన్నారు.

# అధైర్యపడవద్దు అండగా ఉంటా

✹ ఆటో బోల్తా ✹ ప్రమాద బాధితులను పరామర్శించిన ఆవుల రాజిరెడ్డి, ✹ నాణ్యమైన చికిత్స అందించాలని సూచన







**శివంపేట, జనవరి 2 (సిరిన్యూస్ )** మెదక్ జిల్లా శివంపేట మండలం,చిన్న గొట్టి ముక్కల గ్రామ సమీపంలో టాటా ఏస్ ఆటో అదుపుతప్పి బోల్తా పడిన సంఘటనలో చిన్న గొట్టిముక్కుల గ్రామస్తులు గాయపడిన విషయం తెలుసుకొని మండల కేంద్రమైన శివంపేట లో గల శ్రీ సాయి నర్సింగ్ హోమ్ లో చికిత్స పొందుతున్న బాధితులను నర్సాపూర్ తాలూకా ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఆవుల రాజి రెడ్డిపరామర్శించారు. అధైర్యపడవద్దని అండగా మేముంటానని భరోసా కల్పించారు. నాణ్యమైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, ఫ్యాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసిలు లక్ష్మీకాంతం,కమలాపూల్ సింగ్,వారాల గణేష్,షేక్ అలీ,ఈసారపు రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత అదృశ్యం

### చిన్న ఘనపూర్ లో ఘటన

### భర్త వేదింపులు తట్టుకోలేక

### ఇంటి నుంచి వెళ్లిపోయిన జ్యోతి

**కొల్చారం, జనవరి 2 (సిరిన్యూస్ )** ఓ వివాహిత అదృశ్యమైన ఘటన.. కొల్చారం మండల పరిధిలోని చిన్న ఘనపూర్ లో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. చాకలి జ్యోతి (26)కి పదేళ్ల క్రితం పెళ్లయ్యింది. నలుగురు కొడుకులకు జన్మనివ్వగా ఇద్దరు కొడుకు మృతిచెందారు. తన భర్త చాకలి శ్రీనివాస్.. నిత్యం మద్యం సేవించి భార్య జ్యోతిని వేదించేవాడని.. ఈ క్రమంలో వేధింపులు ఎక్కువ కావడంతో ఇంటినుంచి వెళ్లిపోయింది. ఆచూకి తెలవకపోవడంతో జ్యోతి బాబాయి కొల్చారం పోలీస్ స్టేషన్లు ఫిర్యాదు చేశారు.

# ఆటో బోల్తా..

### 20 మందికి తీవ్ర గాయాలు

### గొట్టిముక్కల సమీపంలో ఘటన



నర్సాపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

**శివంపేట్, జనవరి 2 (సిరి న్యూస్ )** శివంపేట్ మండలం చిన్న గొట్టిముల గ్రామ శివారులో టాటా ఎస్ ట్రాలీ ఆటో బోల్తా పడిం ది. ఈ ప్రమాదంలో 20 మంది మహిళలకు తీవ్ర గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. వీరంతా లక్ష్మాపూర్ గ్రామ శివారులో గల కస్టోడియన్ భూములను చదును చేయడానికి వెళ్తున్నారు. కానీ ఆ భూమి దగ్గర గుమ్మడిదల పోలీసులు అక్రమంగా అరెస్టు చేస్తున్న విషయం తెలుసుకొని సుమారు 50 మంది మహిళలు కలిసి ఆటోలో గుమ్మడిదల పోలీస్ స్టేషన్ దగ్గర ధర్నా చేయడానికి వెళ్తుండగా చిన్నగొట్టి ముక్కల దగ్గర ఆటో బోల్తా పడింది. క్షతగాత్రులకు నర్సాపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి అంబులెన్స్ ద్వారా తరలించి చికిత్స అందిస్తున్నారు.

# రైఫిల్ షూటింగ్ పోటీలో గెలుపొందిన సంగారెడ్డి విద్యార్థులు

### విజేతలకు సర్టిఫికెట్ల ప్రధానం



**సంగారెడ్డి, జనవరి 2 (సిరిన్యూస్ )** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సీఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా రైఫిల్ షూటింగ్ క్రీడా పోటీల్లో సంగారెడ్డి జిల్లా క్రీడాకారులు రాష్ట్ర రైఫిల్ షూటింగ్ అసోసియేషన్, ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్తె,లంగాణ స్పోర్ట్స్ అథారిటీ కోచ్, సందీప్ చేతుల మీదుగా సర్టిఫికెట్ బహుమానం ప్రధానం జరిగింది.

# వాల్ నట్స్ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి

**సంగారెడ్డి, జనవరి 2 (సిరిన్యూస్ )** నేటి బిజీ లైఫ్‌లో చాలా మందికి తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం లేదు. ఇది అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. అయితే కొద్దిగా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తే సంపూర్ణ అరోగ్యం మీ సొంతమవుతుంది. ముఖ్యంగా డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వాటిలో వాల్‌నట్స్ చాలా స్పెషల్ అని చెప్పాలి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. దీన్ని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల హెల్త్‌గా ఉండవచ్చు. ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, విటమిన్లు, ఖనిజాలతో సమృద్ధిగా ఉన్న వాల్‌నట్‌లు మెదడు ఆరోగ్యానికి, జ్ఞాపకశక్తికి చాలా మంచిది. వాల్ నట్స్‌లో ప్రొటీన్, కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, ఫాస్ఫరస్, సెలీనియం వంటి అనేక పోషకాలు ఉన్నాయి. వాల్‌నట్‌లో ఉండే అనేక ప్రయోజనాల కారణంగా డ్రై ఫ్రూట్స్‌లో రారాజు అని కూడా పిలుస్తారు. వీటిని నానబెట్టి ఖాళీ కడుపుతో తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇందుకోసం రాత్రంతా రెండు అక్రోట్లను నీటిలో నానబెట్టి రోజూ తినాలి.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.




# శిలాఫలకానికి పదమూడేళ్లు!

- అసంపూర్తిగా మహిళా స్వశక్తి భవనం..
- నిర్మాణం పనులు పూర్తి చేయని అధికారులు..
- గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురి..
- పూర్తి చేయించాలని జగ్గారెడ్డికి విజ్ఞప్తి..

*సంగారెడ్డి జనవరి 2 సిరి న్యూస్*

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఐకెపి-అర్బన్ (మెప్మా) పురపాలక సంఘం సంగారెడ్డి మహిళా స్వశక్తి భవనం శంకుస్థాపన చేసి సరిగ్గా 13 సంవత్సరాలు గడుస్తున్నాయి. అప్పటి ప్రభుత్వ విప్ ( శాసనసభ సభ్యులు ) తూర్పు జయప్రకాశ్ రెడ్డి ,2012 లో అప్పటి ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇప్పుడు ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో శిలాఫలకాలికే అంకితం అయిపోయిన భవనాలను గత ప్రభుత్వం కూడా పట్టించుకోలేకపోయింది. ఇప్పటికైనా మహిళా శక్తి భవనం లోకి తెస్తే మహిళా సంఘాలకు సంబంధించిన కార్యక్రమాలను అందుబాటులోకి తెచ్చే అవకాశం ఉంటుంది. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పూర్తి కాకపోయినప్పటికీ బి ఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినప్పటికీ కూడా కనీసం జిల్లా అధికారులు అయినా ఇటువైపు చూడకపోవడం గమనార్హం.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, టిపిసిసి అధ్యక్షులు జగ్గారెడ్డి ఇప్పటికైనా గుర్తించి శిథిలమైన భవనాన్ని అందుబాటులోకి తెస్తారని మహిళా సంఘాలు తెలిపారు. గ్రూపు సంఘాల సమావేశాలు జరుపుకోవాలని, మున్సిపాలిటీ లేదా మెప్మా ఆఫీసులో జరుపుకుంటున్నామని మహిళా సంఘాలకు ప్రత్యేకంగా భవనాన్ని ఏర్పాటు చేస్తే అన్ని విధాల సౌకర్యంగా ఉంటుందని సంగారెడ్డి జిల్లా మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. 13 సంవత్సరాల గడిచినా కూడా ఇప్పటివరకు ఏ ఒక్క అధికారి ఇటువైపు వచ్చి చూసిన దాఖలాలు లేవని కనీసం ఇప్పటికైనా అధికారులకు ఆ భవనం ఉన్నట్టు వారికి గుర్తు ఉన్నదా లేదా అనే విషయం కూడా చెప్పడం విశేషం.అధికారులు వెంటనే స్పందించి ఇప్పటికైనా మహిళా స్వశక్తి భవనాన్ని పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని మహిళా సంఘాలు కోరుకుంటున్నాయి.




## ఆయుష్ భవనం శంకుస్థాపన ఎప్పుడు ?

రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి గత సంగారెడ్డి మెడి కల్ కాలేజ్ సందర్శించినప్పుడు అధికారులను ఆదేశించిన ఆరోగ్య శాఖ మంత్రి, ఇప్పటివరకు స్థల పరిశీలన అయ్యిందా కాలేదా తెలియదు. 15 రోజుల్లోనే స్థలాన్ని ఎంపిక చేస్తే శంకుస్థాపన చేస్తానని స్వయంగా ఆరోగ్య శాఖ మంత్రి చెప్పిన విషయం విధితమే. అధికారులు మాత్రం మాకు తెలియదు అంటే మాకు తెలియదు అని, ఆయుష్ శాఖ వారు కూడా ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడం వారి పనితీరుకు నిదర్శనం అని చెప్పుకోవచ్చు. ఆయుష్ 40, పడకల ఆసుపత్రి 2013లో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి, అప్పటి ప్రభుత్వ విప్ శాసనసభ సభ్యులు, తూర్పు జయప్రకాశ్ రెడ్డి, ప్రారంభోత్సవం చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లాల విభజన జరగడం, అది కాస్త సిద్దిపేటలో ఏర్పాటు కావడం జరుగుతుంది. సంగారెడ్డిలో ఆయుష్ 40 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తే జిల్లాలో ఆయుర్వేద, యునాని, హోమియో, నేచురోపతి, ప్రాచీన వైద్య విధానానికి సంబంధించిన ఆయుష్ ఆసుపత్రి హైదరాబాద్లోని ఎర్రగడ్డకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడ్డది. స్థానికంగా ఆయుష్ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకువస్తే సంగారెడ్డి జిల్లా వాసులకు, ప్రాచీన వైద్య విధానం అందుబాటులోకీ వస్తే సంగారెడ్డి జిల్లా వాసులకి హైదరాబాద్ వెళ్లే అవకాశం ఉండదని స్థానికంగా 40 పడకల ఆయుష్ ఆసుపత్రికి ఏర్పాటు చేయడం వల్ల ప్రాచీన వైద్య విధానాన్ని ఎంతోమంది ప్రజలు ఈ విధానాన్ని ఉపయోగిస్తున్నారని ప్రజలు కూడా ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. ఆరోగ్యశాఖ మంత్రి వెంటనే స్పందించి ఆయుష్ష 40 పడకల ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకురావాలని సంగారెడ్డి జిల్లా వాసుల కోరికను నెరవేరుస్తారని ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.



## ప్రభుత్వ పథకాలు పటిష్టంగా అమలు చేయాలి

- నిరుపేదలకు అందేలా చూడాలి
- రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తేవాలి
- నూతన సంవత్సరంలో అధికారులు పెట్టింపు ఉత్సాహంతో పని చేయాలి
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

*సంగారెడ్డి, జనవరి 2 (సిరి న్యూస్):*

నూతన సంవత్సరం 2025 లో జిల్లా అధికారులు, ఉద్యోగులు రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి కలెక్టర్ వద్ద కు వచ్చిన అధికారుల ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. గత సంవత్సరం కంటే అధికారులు మెరుగ్గా పనిచేయాలని, ప్రభుత్వ పథకాలను అర్హులైన పేదలకి అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తెచ్చేలా అధికారులు పనిచేయాలన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి పాటు పడాలని సూచించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా స్థాయి వివిధ శాఖ ల అధికారులు, ఆర్డీ వోలు, తాసిల్దారులు, టి ఎన్ జి ఓ నాయకులు ఉన్నారు.

## సీసీ కెమెరాలతో ఎన్నో ప్రయోజనాలు

**సిద్ది పేట, సిరి న్యూస్**

సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బృందావన కాలనీ పెద్దలకు టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ ప్రజలకు సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాలు గురించి అవగాహన కల్పించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల దొంగతనాలు కానీ ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా కాలనీ ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీ రక్షణగా నిలుస్తాయని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు కాలనీ పెద్దలు వ్యాపారస్తులు ఉద్యోగస్తులు ముందుకు రావాలని సూచించారు. సీసీ కెమెరాలు ఉంటే దొంగతనాలు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందని ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చి వెళ్లిన కాలనీలో అనుమానస్పదంగా సంచరించిన వెంటనే గుర్తుపట్టే అవకాశం ఉంటుందని తెలిపారు. సీసీ కెమెరాలు 24X7 ప్రజలకు కాలనీవాసులకు ఎల్లవేళలా రక్షణగా నిలుస్తాయని తెలిపారు. దొంగతనాల నివారణకు సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని తెలిపారు. పోలీస్ గస్తీ కూడా ఉంటుంది కానీ కాలనీలో అన్ని గల్లీలు కవర్ చేయడం కుదరకపోవచ్చు కాబట్టి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. కాలనీలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.





# మాజీ మంత్రి హరీష్ రావుకు బీఆర్ఎస్ నేతల శుభాకాంక్షలు

## మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కవితను కలిసిన నేతలు



మెదక్, జనవరి 2(సిరిన్యూస్)

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావును కోకపేట్ లోని ఆయన నివాసంలో ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా మెదక్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు గురువారం కలిసి శుభాక్షాంక్షలు తెలిపారు. హరీష్‌రావును కలిసిన వారిలో మెదక్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెళ్ళ మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు ,సెక్రటరీ జనరల్ గడ్డమిది కిష్టగౌడ్, కౌన్సిలర్లు బీమరి కిషోర్, వంజరి జయరాజ్, సులోచనా ప్రభురెడ్డి ,ఆర్కె శ్రీనివాస్, కసాపురం మధు, యువ నాయకులు మహేష్ యాదవ్, కసాపురం కిరణ్ , రంజిత్ నాయక్ , చెదల అరుణ్, తరుణ్, లడ్డూ తదితరులు పాల్గొన్నారు. అలాగే మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని, ఎమ్మెల్సీ కవితను వేర్వేరుగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## రావి ఆకుపై సావిత్రిబాయి పూలే

నారాయణ ఖేడ్, సిరి న్యూస్

సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని రావియాకుపై వినూత్నంగా సావిత్రిబాయి పూలే చిత్రాన్ని గీసిన నారాయణ ఖేడ్ మండలానికి లీఫ్ ఆర్టిస్ట్ శివకుమార్. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సమాజంలోని అసమానతలమీద అలుపెరుగని పోరాటం చేశారన్నారు. మహిళల హక్కులకోసం విశేష కృషి చేశారన్నారు.

# పద్మశాలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్
- పద్మశాలీ నూతన కార్యవర్గం నియామకపత్రాల అందజేత



సంగారెడ్డి, జనవరి 2 సిరి న్యూస్

నూతన క్యాలెండర్ ను, మహిళ విభాగం క్యాలెండర్ ను సంగారెడ్డి రాజంపేటలో ఆవిష్కరించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, రాష్ట్ర పద్మశాలి అధ్యక్షులు మురళీ మహిళా విభాగం అధ్యక్షురాలు రూప హాజరయ్యారు.అనంతరం జిల్లా ప్రాంత పద్మశాలీ సంఘం నూతన కార్యవర్గానికి నియామక పత్రాలను ఎమ్మెల్యే చేతల మీదుగా అందజేశారు .ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.మీరే అభ్యర్థులమని నా గెలుపుకు కృషి నా ప్రతి ఒక్కరికీ శిరస్సువంచి పాదాభివందనం. పద్మశాలి సంఘం నేతల సమస్యలను కొట్లాడైన సాధించుకుందాం. మీరు అందరూ నాకు సహకరించాలి. కలిసి ఉంటే నిలిచి ఉంటాం.విడిపోతే పడిపోతాం.. కలిసిపోతే బలసిపోతం. ఆ నానుడి దృష్టిలో ఉంచుకొని ముందడుగు వేయాలి.మీకు అండగా ఉంటా... పద్మశాలి సంఘం నేతల సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తాను.కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం నేతలు మహిళలు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.